

# కల్ ఆజ్ ఔర్ కల్

-యం హెచ్ వి సుబ్బారావు

శ్రీరస్తు చిరంజీవి సౌభాగ్యవతియైన మా భార్య జానకికి ఆశీర్వచనములు. క్షేమం, అక్కడ పిల్లలు అందరూ క్షేమమని తలుస్తాను లేఖాంశములు.

రంగసానిని నువ్వెరుగుదువు గదా. పోయిన సంవత్సరం మనవూరి గోపాలస్వామి కోవెల్లో వుత్సవాలకి గజ్జె కట్టింది. రాజమండ్రినించి వచ్చిందని జనమంతా విరగబడి చూశారు. చూడు అదే రంగసాని. నిన్న ఇక్కడ నాకు కనిపించింది పాపం, ప్రస్తుతం ఒంటరిగా బ్రతుకుతోందట. మొన్న మన వూరు వచ్చినప్పుడు ఎంత చలాకీగా. వుత్సాహంగా వుంది. యిప్పుడు మనిషి ఏమీలేదు. బాగా తీసి

పోయింది. ఏదో దిగులుతో కృశించి పోతున్న దానిలా కనబడుతోంది.. .అసలు మనవూళ్లో కలుసుకున్నప్పుడే నాతో అన్నది

"అమ్మగారిలాంటి ధర్మతల్లి పాదాల దగ్గరబడి వూడిగం చేసుకుంటే ఎన్ని పాపాలైనా పోతాయని" , దానికి నీదగ్గర వుండి నీ సేవ చేయాలని వున్నదట మని ద్దరం పార్వతీ పరమేశ్వరుల్లా వుంటా మట.

నా సంగతి నీకు తెలుసు గదా! వట్టి జాలిగుండె ఎవరు ఆపదలో వున్నా కాదనలేను. అలాగే కానిమ్మన్నాను. మీ అక్కకి రాస్తాను, అన్నీ ఏర్పాట్లూ చేస్తుంది అని చెప్పాను. దాన్ని నాతో తీసుకు వస్తాను. పాపం, అది సుఖంగా పెరిగిం దేమో దానికే యిబ్బందీ కలక్కుండా చూడు.

అది యింట్లోకి వస్తే కొన్ని చిక్కు లున్నాయనుకో. పిల్లలు దాన్ని ముట్టుకున్న ప్పుడల్లా జంధ్యాలు తడుపుకొని బట్టలు మార్చుకోవాలి. కాని ఏం చేస్తాం మరి! అందుకే అది అస్తమానం ఇల్లంతా కలియ తిరక్కుండా దాన్ని మేడమీదే వుంచేద్దాం. అది వండితేమనం ఎలాగా తినం. కాబట్టి నీవే యింత వండి. నీ వింత తిని, దాని కింత పడేస్తే సరిపోతుంది. వండి వార్చే పని ఎలాగూ లేదు గనుక అస్తమానం మడి వాళ్ల కంటపడకుండా దాన్నక్కడే మేడమీదే దిగకుండా వుంచేసి వేళకి యింత అన్నం పంపుతూంటే సరి. అదే పడుంటుంది

మొదటినించీ రాజులదగ్గర మెదిగిన మనిషి. కష్టానికి వోర్చుకోలేదు. కాబట్టి యీ విషయాలన్నీ నీవే స్వయంగా చూడు. పిల్లలకి కూడా చెప్పి అట్టే పెట్టు, నాన్న గారు ఒక పిన్నిని తీసుకొస్తున్నార్రా అని. తరవాత వాళ్లు ఎవరో అని తెల్ల బోకుండా. నేను నాలుగురోజుల్లో బైలుదేరి వస్తు న్నాను. ఏర్పాట్లన్నీ చేసి వుంచుతావని నమ్ముతాను. ఇట్లా రాసినందుకు ఏమీ అనుకోకు.

ఇట్లు

రాజశేఖరశాస్త్రి వ్రాలు

*

మహారాజరాజశ్రీ శ్రీవారి పాద పద్మ ములకు నమస్కరించి తమ చరణదాసి జానకి వ్రాయు విన్నపములు.

తమరు వ్రాసిన లేఖ అందినది. మీ చమత్కారమునుచూసి మురిసిపోయినాము. గం॥ అమ్మమ్మగారు చూసి 'కొంటె గోపాలకృష్ణుడు. అన్నీ వాళ్ల తాతగారి పోలికలే' అని ఎంతో ఆనందించినారు. ఇక నా విషయం. మీరు నా పాతివ్రత్యాన్ని పరీక్షించడానికే యిట్లా రాశారని నమ్ము తున్నాను. లేకపోతే నేను ఎప్పుడైనా కాదంటానా?! మీ సుఖం కంటే నాకీ జన్మలో యింక కోరుకోవలసిందేముంది? చివర్న మీరు రాసిన మాటలు—"యిట్లా రాసినందుకు ఏమీ అనుకోకు" అన్నవి నా తలకొట్టేసినట్లు వున్నాయి నేనా?! నేనేనా ఏమైనా అనుకునేది?! నాస్వామి తన సుఖాన్ని కాంక్షించి ఏదైనా పనిచేస్తే దానికి అడ్డు తగిలేంత పామర స్త్రీ నను

కున్నారా? మీరా ముక్కలు రాసేటప్పుడు మా సంప్రదాయాన్ని మర్చి పోయారను కుంటాను. మా పుట్టింట్లో ఆపనీ యీపనీ చేస్తూ వుండేవాడే, ఖాదర్ అనే కుర్రాడు- మేం అంతా అన్నయ్యా అని పిలుస్తూ వుండే వాళ్ళం - వాడు మా పని మనిషికి మొగుడు పోయిన మూడేండ్లకి మా యింట్లో వుంటూండగా కలిగిన కొడుకు. ఓ రోజున అది పొట్టమీద గుండ్రాయితో కొట్టుకుంటూంటే మా అమ్మ చూసి, "ఓసీ నీ ఇల్లు బంగారంగానూ, ఎందుకే ఇలాటి అఘాయిత్యప్పన్లు చేస్తావ్" అని చీవాట్లు పెట్టి తీసుకొచ్చి వురుడు పోసిందట. వాడు పుట్టాకే మేమంతా పుట్టాం. అలాంటి సంప్రదాయంలో పుట్టిన నేను మీ సుఖానికడ్డువస్తానా? కుష్ఠు వాణ్ణి గంపలో కూర్చోబెట్టుకుని వేశ్యఇంటికి మోసుకుని పోయిన సతీసుమతి రక్తం నాలో ప్రవహిస్తోంది. మీరేమీ సంకోచించకుండా ఆమెను ఇంటికి తీసుకు రండి. మళ్లీ మరొక్కసారి చెబుతున్నాను. మీ సుఖమే నా సుఖం.

త్వరలో వస్తారని ఎదురు చూసే

మీ

సహధర్మచారిణి

జానకి.

## 2

జానకీ,

ఈ వుత్తరం నీకు ఎలా రాయాలో నాకు బోధ పడడం లేదు. జీవితపు అంచున నిలబడి నీ తీర్పు కోసం ఎదురు చూస్తున్నానంటే నమ్ముతావా? దార్లు చీలిపోయే చోట నిల్చుని అయోమయంలో పడ్డ ప్రయాణీకుణ్ణి నేను. నిజానికి నా జేబులో టిక్కెట్టుంది. అయితే, నా హృదయంలోని సర్వ శక్తులూ. నాలోని బుద్ధీ, చైతన్యం. స్పందన, అన్నీ నా గమ్యం అటుకాదని చెబుతున్నాయ్ విధాతకోసిన ఆ టిక్కెట్టుకి కాన్సిలేషనూలేదు. ఎక్స్ఛేంజీలేదు. ఆ విషయం నాకు తెలుసు, కాని ఏం చెయ్యను? నాలోని బుద్ధీ, విచక్షణా మనస్సుని జయించలేక పోతున్నాయి. నాకు తెలుసు నేను టిక్కెట్టులేని ప్రయాణీకుణ్ణే అవుతానని కాని ఏం చెయ్యను? ఏనాటికయినా ఆ మార్గంలోనే నాగమ్యం వున్నదని నా కనిపిస్తున్నది. అక్కడికి చేరుకుంటేనే నాకు ప్రశాంతి లభ్యమౌతుంది. నాలోని ప్రతి అణువూ ఆ ప్రశాంతినే కోరుతోంది.

జానకీ! నన్ను చూస్తే నీకు అసహ్యం వేస్తోంది గదూ! అవును, నలభయ్యో పడిలో యిలాటి జంజాటంలో ముగ్గురు పిల్లల తండ్రి యిరుక్కున్నాడంటే ఎవరికి గౌరవం వుంటుంది? జానకీ! యీ నా పరిణామానికి అర్థం నాకు తెలుసు గనుకనా ఒకరితో చెప్పుకునేందుకు? యీ సంఘర్షణలోపడి నేను ఎంత నలిగి పోతున్నానో నీకు చెప్పుకునే అర్హత నాకు లేదు. అయినా తప్పదు. ఏదో ఒకనాడు విషయమంతా నీకు వివరించవలసిందే! విషయం యింకా మథ్యపెట్టి యిటు నిన్నూ, అటు సుజాతనీ యిద్దర్నీ మోసం చెయ్యలేను.

జానకీ! మనం ఎంతో ప్రేమించుకున్నాం గదూ! మనం కాలేజీల్లో కలుసుకోలేదు. తోటల్లో, దొడ్లల్లో పడి ప్రేమ గీతాలు పాడుకోలేదు. పెళ్ళికాక ముందు

నిన్నో అరగంట చూశాను. ఆ అర గంటలో నిన్ను చూడగానే వులిక్కి పడ్డాననీ, జన్మజన్మలుగా నేను వెదుకుతోంది. నీకోసమేనని అప్పుడే తెలుసుకున్నాననీ చెప్పను. ఆ రోజు నిన్ను చూసి 'బాగుంది అనుకున్నాను. నీ అందాన్ని 'క్రిటికల్'గా గూడా చూశాను. అంతమంది వుండగా మంచి నీళ్ళు నిన్నే ఎందుకు తెమ్మన్నారనుకున్నావ్? నీ నడక తీరు పరీక్షించేందుకు గోడవారగా కుర్చీలో కూర్చున్న నేను నువ్వు వంటింటి గుమ్మంలోంచి వస్తోంటే వెడుతోంటే నీ 'ప్రొఫైల్ని' జాగ్రత్తగా చూశాను. నువ్వు నాకు నచ్చావు. నీ జాతకం మా నాన్నకు నచ్చింది. మీ నాన్న చెక్కు బుక్కు మా అందరికీ నచ్చింది.

పెళ్ళిలో మాటిమాటికీ నీచెయ్యి పుచ్చుకోమని ఆదేశిస్తోన్న పురోహితుడికి లోలోపల నేనెంతో కృతజ్ఞత తెలియపరచుకున్నాను. మెత్తని పువ్వులాంటి నీచెయ్యి నా చేతుల్లో ఎంత నలిగి పోయిందో, ఆ రోజు నువ్వు నాకేసి ఎంత కోపంగా చూశావో గుర్తుంది. కాని ఏం చెయ్యను? నేను ముట్టుకున్న మొట్టమొదటి ప్రాజ్ఞురాలైన స్త్రీవి నువ్వు.



నటి రత్న

ఆ తరువాత వెచ్చవెచ్చగా గడిచిపోయిన మొదటి రోజులు....నిన్ను ప్రేమించి పెళ్లాడలేదని నేను ఏనాడూ అనుకోలేదు. మొదటి రోజుల వేడి తగ్గిపోయాక గూడా మన మేనాడూ పోట్లాడుకోలేదు. ఒకరి నొకరు కష్టపెట్టుకోలేదు. మనది ఎంతో అన్యోన్య దాంపత్యం గదూ? ఎప్పుడైనా చిన్నచిన్న కలతలు వచ్చినా తరవాత ఎంత హాయిగా రాజీ పడేవాళ్ళం మనం? నీ మృదుల స్వభావమూ, వివేకమే మన యింటిని అంత ఆనందమయం చేశాయని నేను యీ నాటికీ నమ్ముతున్నాను. నీ పేరు ఎత్తగానే మనసంతా తృప్తితో, హృదయం నిండా పారిజాత పరిమళం అలముకున్నట్లు హాయిగా అనిపిస్తుంది. చెప్పుకోడానికి సిగ్గేస్తున్నదిగానీ, నేనింకా నిన్ను వెనుకటిలాగే ప్రేమిస్తున్నాను.

సుజాత బొత్తిగా నువ్వేరగనిది కాదు. బహుశా నాలోని యీ కోణమే నీకు

పూర్తిగా అపరిచితమైనదేమో. కవులు ఒక రకం ఆకర్షణని 'దివ్యప్రేమ' అంటారు. బహుశా అది వేరు కావచ్చు. లేకపోతే కవులకి అలవాటైన గారడీ పదాల్లో అదీ ఒకటి కావచ్చు. ఏమైనా ఒకటి మాత్రం నిజం. ఇది ఆకర్షణ మాత్రం అవును. ఆకర్షణ దురవిలంఘ్యమైన ఆకర్షణ, క్త్రైవ్ట్ యిన్‌డిస్పెన్సిబిల్ రెక్కలుతెగినా, మంటలలోబడి మలమల మాడిపోయినా దీపం చుట్టూ ప్రదక్షిణం చెయ్యడంలో ఎంత ఆనందం వుందనీ!

యింకా ఎక్కువగా రాయదలుచుకో లేదు నన్ను నేను సమర్థించుకోడమూ లేదు. మనం యధాప్రకారంగా జీవించ వచ్చు. పిల్లలకుగానీ, నీకుగానీ ఏలోటూ వుండదు.

ఏమైనా నా జీవితం యిప్పుడు నీ చేతుల్లో వుంది. నిన్ను ఎక్కువగా విసిగించడం, అసహ్యంగానూ,స్వార్థంగానూ వుంటుంది. దయచేసి యీ విషయాన్ని నిరుద్రేకంగా ఆలోచించు

మరో విషయం గూడా నీకు స్పష్టం చేస్తున్నాను నీ తీర్పుకి—అదేదైనాగానీ-కట్టుబడి వుంటాను

ఇట్లు
నీ రాజు,

* * *

రాజశేఖరరావుగారికి

నమస్కారములు మీ వుత్తరం అందింది. మీ సమస్యని నిరుద్రేకంగా ఆలోచించి నా నిర్ణయాన్ని రాయమన్నారు అంటే 'నేనూ యిందులో ఓపాత్రని' అన్న ముక్క మరచిపోయి అభిప్రాయం యివ్వాలి. అంతే కదూ! బాగానే వుంది. సినిమాల్లో అయితే ముడి ఫిలిం కోటా అయిపోగానే ఎవరో ఒకర్ని చటుక్కుని చంపేస్తారు. కాని యీ దౌర్భాగ్య జీవితంలో మన కోటా ఎంతో మనకి తెలీదు.

నేను మీ అంత తెలివైనదాన్ని కాను. మిమ్మల్ని ప్రస్తుతం కదిలించిన ఆ 'దివ్య ప్రేమ'ని గురించి నాకొట్టే తెలీదు. ప్రేమంటే మనం యిప్పటివరకూ ఒకరిపట్ల ఒకరం కలిగివున్న అనుభూతి లాంటిదేనని అనుకుంటూ వుండే దాన్ని. నా గురించి వదిలెయ్యండి. నా కొక్కటే అనుమానం. మీరు మళ్లీ మరోసారి మోసపోవడంలేదు గదా అని. ఇంకా విస్పష్టంగా చెప్పాలంటే మిమ్మల్ని మీరు మోసం చేసు లేదు గదా అని—అంత అపురూపమైన అనుభవం నిజంగా మీరు పొందుటోతూ వుంటే మిమ్మల్ని నేను అభినందిస్తున్నాను. మీ దారికి నేను అడ్డురాను. ఎందుకో తెలుసా? భారతనారికి ఎట్టి పరిస్థితుల్లోనూ భర్త సుఖమే ముఖ్యం. కుష్ఠువాడైన భర్తని బోగందానింటికి మోసుకుని వెళ్లిందట సుమతి—యీ దేశంలో పుట్టిన ఒకానొక మహాసాధ్వి—అలాంటి సిగ్గుమాలిన ఆవిడకు వారసురాల్నవుదామనే దురాశతో కాదు. మీకు నేను అక్కర్లేదని తోచాక మిమ్మల్నే పట్టుకు దేవిరించడం అసహ్యంవేసి, మనిషిని మనిషిగా, కేవలం ఆమెయొక్క వ్యక్తిత్వంమీద ఏ నాటికీ చెరగని నమ్మకంతో, తనయెడల ఆమెకి గల గాఢమైన

ప్రేమమీది విశ్వాసంతో ప్రేమించగల వాడే నిజమైన ప్రేమికుడు. అన్ని సంవత్సరాలు కాపురం చేసికూడా శ్రీరామచంద్రుడివద్దనుండి ఆపాటి విశ్వాసానికూ్కడా నోచుకోని సీతాదేవి అగ్నిలో ప్రవేశించడం చూస్తే నాకురాముడిమీద గౌరవం కలగదు సరిగదా—సీతాదేవిమీద గూడా కలగదు. నేను మీ పురాణస్త్రీలతో ఎందునా పోలను, ఒప్పుకుంటాను. నేనో స్త్రీని మామూలు, అతిమామూలు, ఆడదాన్ని. కాని అంతకంటే ముందే నేనో మనిషిని మనిషై పుట్టిన ప్రతిజీవికీ—ఆఖరుకి ఆడదానికూ్కడా — ఆత్మగౌరవమే ప్రియమైనదని నేను నమ్ముతాను మనిషిని నీడగా మార్చే ప్రేమలుగానీ, ధర్మాలుగానీ నా కసహ్యం. సుజాతనీ, మిమ్మల్నీ మీ ఆనందమయమైన కాపురాన్ని చూస్తూ, మీ రనుభవించే సంతృప్తికి ఆనందిస్తూ, మీ పాదాలదగ్గర యింత చోటుచేసుకుని బ్రతకడానికి చాలా పాతివ్రత్యం కావాలి. దానికి నేను పనికిరాను

పిల్లలకీ నాకూ ఏ లోటూ రాకుండా చూస్తామన్నారు. మీ విశాల హృదయానికి నా జోహార్లు. కాని నేను మీ సహాయాన్ని ఏ హక్కుతో స్వీకరించను? పదిహేను సంవత్సరాల క్రితం పెళ్ళి అనేపేరుతో జరిగిపోయిన ఒకానొక యాదృచ్ఛిక సంఘటనకి మీకు అంత జరిమానా విధించలేను.


అశోక
# ఆంగ్లేయబోధిని

పిన్నలు, పెద్దలు ఆంగ్లము రానివారు మా ఆంగ్లేయబోధిని సహాయంతో 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును. వెల రూ. 10/-

# తమిళ-తెలుగు స్వబోధిని

తమిళభాష రానివారు మా తమిళ-తెలుగు స్వబోధిని సహాయంతో 35 దినములలో తమిళం నేర్చుకొనవచ్చును. వెల రూ. 3/-

# హిందీ-తెలుగు స్వబోధిని

హిందీ భాషను అతి సులభముగా అందరు 30 దినములలో హిందీ-తెలుగు స్వబోధినిద్వారా అతి త్వరలో నేర్చుకొనవచ్చును. వెల రూ. 4/-

పై వాటికి పోస్టేజి అదనము.

బాలసరస్వతీ బుక్ డిపో (ఫోన్· 29868) : మద్రాసు 600 001

శోకతో యీదుకుంటూ అమాయకంగా అటూయిటూ చలించే మెదడులేని హృదయంలేని ప్రాణుల్ని నా గర్భంలో దాచుకుని, వాటికి రక్తం, మాంసం, హృదయం, మనస్సు అన్నీ నా శరీరంలోంచి చీల్చి యిచ్చాను. వాళ్లు నా పిల్లలు సంఘం, చట్టం ఏమైనా అననీయండి యీనాడు మీరు నాకేమీ కారు. నా దృష్టిలో పిల్లలకీ మీరు అంతే. ఆ విషయంలో మీరేమీ బెంగపెట్టుకోకండి. వాళ్ళని నేను ఎలాగయినా పోషించుకోగలను.

మీ అన్వేషణ జయప్రదంగా సాగాలనీ, మీరు వాంఛించే 'దివ్యప్రేమ' అంచుల్ని మీరు చేరుకోవాలనీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను వుంటాను మరి.

ఇట్లు
జానకీదేవి.

## 3

డియర్ జానీ!

నీకో తమాషా చెప్పనా! నిన్న సాయంకాలం యీ వూళ్ళో బీచ్‌లో కూర్చుని ఏదో ఆలోచిస్తుండగా హఠాత్తుగా నాకు జ్ఞాపకం వచ్చింది. ఆ ఐదురోజులబట్టీ నీవంటే నాకెందుకో ప్రేమగా వుండడం లేదు. మొన్ననే వుత్తరం రాయబోతూ మళ్ళీ ఆగాను యింకో రెండ్రోజులు చూద్దామని ఉహుఁ! లాభంలేదు, ప్రేమగా వుండడమేలేదు. మన మధ్య గడిచిన మధురక్షణాలు జ్ఞాపకం చేసుకుంటే బాధ కలుగుతోంది గాని ప్రస్తుతం నా కెదురుగా వూహాలే వున్న నీ మీద ప్రేమ వుండడం లేదు రోజీ చాలా స్వీట్‌గర్ల్. నాకు ఆమె మీదనే ప్రేమగా వుంటోంది నీవేమైనా 'ఫీల్' అవుతావేమోనని యీ నాలుగు రోజులు తటపటాయించి చివరికి రాస్తున్నాను. ఇందులో 'డైవోర్స్ ఫారం' ఒకటి ఖాళీదిపెట్టి పంపుతున్నాను సంతకం చేసి వెంటనే పంపు. పిల్లల విషయంలో యిద్దరం కూర్చుని రోజీని కూడా కూర్చోపెట్టుకుని ఓ 'డెసిషన్'కి వద్దాం. ఆలస్యం చెయ్యకు.

నీ
రాజ్

* * *

డియర్ డార్లింగ్,

నీ వుత్తరం అందింది. వుత్త 'సెంటిమెంటల్ ఫూల్'లాగా అంత వర్రీ అవుతావేమిటి గురో! నా దగ్గరా ఓ సర్‌ప్రైజ్ న్యూస్ వుంది. గమ్మత్తు చూడు. నేనూ నాలుగురోజుల క్రితమే ఓ ఖాళీఫారం నీకు పంపాను, సంతకానికి. చూశావా, యిద్దరికీ ఒకేసారి ప్రేమ అయిపోయింది. మన ప్రేమ పవిత్రమైంది అనడానికి యింతకన్నా ఏం నిదర్శనం కావాలి?

సరే, యిక విషయానికి వద్దాం. నన్నడిగితే వృథాగా పోస్టులో ఈ కాలయాపన ఎందుకు? ఎల్లుండి వుదయం పదిగంటలకి కోర్టు దగ్గరికి వచ్చెయ్ మ్యాజిస్ట్రేట్‌గారి సమక్షంలో యిద్దరం మన దరఖాస్తులిచ్చి 'మ్యారేజ్ క్యాన్సెలేషన్ సర్టిఫికేట్' పుచ్చుకుందాం. నువ్వన్నట్లు పిల్లలసమస్య మనిద్దరం 'డిసైడ్' చెయ్యడం కాక రోజీ, రోజీతోపాటూ 'ఎడ్వర్డ్' గూడా వుంటే బాగుంటుందేమో! ఏమైనా ఎల్లుండి కోర్టుదగ్గర తప్పక కలుసుకో అన్ని వివరాలూ అక్కడే. వుంటాను మరి

నీ
జానీ

* * *